క్లుప్తంగా

రుస్తుంబాదలో ఇంటింటి ప్రచారం



రుస్తుంబాదలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న ముదునూరి శారదావాణి

నరసాపురం రూరల్ : తన భర్త ముదునూరి ప్రసాదరాజును గెలిపించాలంటూ ఆయన సతీమణి గురువారం ముదునూరి శారదావాణి రుస్తుంబాద గ్రామంలో పలు ప్రాంతాల్లో గడపగడపకూ తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు. అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ, ఓట్లు అభ్యర్థిస్తూ ముందుకు సాగారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేసి మళ్లీ ప్రసాదరాజును ఎమ్మెల్యేగాను, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని సీఎంగా గెలిపించాలని కోరారు. గ్రామంలో కోట్లాది రూపాయలతో చేపట్టిన అభివృద్ధి పనులతోపాటు నిర్విరామంగా జరుగుతున్న సంక్షేమ కార్యక్రమాలను చూసి ప్రజలు మరో సారి అవకాశం ఇవ్వాలని కోరారు.

సంక్షేమాన్ని అందించే నాయకుడు జగనన్న



పాతపాడులో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

మొగల్తూరు : ప్రజలందరికీ సంక్షేమ ఫలాలను అందించే ఏకైక నాయకుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మాత్రమేనని జెడ్పీటీసీ సభ్యుడు తిరుమాని బాపూజీ ఒనియాడారు. వైఎస్సార్ సీపీ విజయం కోసం పార్టీ నాయకులు, గృహ సారథులు, కన్వీనర్లు గత మూడు రోజులుగా గ్రామాల్లో ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ ప్రచారంలో భాగంగా గురువారం జెడ్పీటీసీ సభ్యుడు బాపూజీ గురువారం మండలంలోని పాతపాడు గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రాబోయే రోజుల్లో మనకు మరిన్ని సంక్షేమ పథకాలు అందాలంటే మీకున్న రెండు ఓట్లలో ఒక ఓటును అసెంబ్లీ అభ్యర్థి ముదునూరి ప్రసాదరాజుకు, మరో ఓటును పార్లమెంట్ అభ్యర్థి గూడూరి ఉమాబాలకు ఫ్యాన్ గుర్తుపై వేసి అఖండ మెజర్టీతో గెలిపించాలని కోరుతూ బ్యాలెట్ పేపర్లుపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కొప్పాడ గున్నయ్య, రామాని మహేష్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ రోడ్ షోకు అపూర్వ ఆదరణ

- హారతులు పట్టి... ఆశీర్వదించిన ప్రజలు
- మండుటెండలోనూ స్థానికుల నుంచి విశేష స్పందన
- సంక్షేమ ప్రభుత్వాన్ని మరోసారి గెలిపించాలని కోరిన ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు, ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాల



రోడ్‌షోలో ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు, ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాల



నరసాపురం పట్టణంలో రోడ్ షోలో పాల్గొన్న పార్టీ శ్రేణులు



రోడ్‌షోలో బైక్‌లతో ఉత్సాహంగా పాల్గొన్న వైఎస్సార్ సీపీ శ్రేణులు



నరసాపురం పట్టణంలో ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులకు హారతులిచ్చి స్వాగతం పలుకుతున్న మహిళలు



రోడ్‌షోలో ఫ్యాన్ గుర్తు చూపిస్తూ యువకుడి ఉత్సాహం



రాత్రి సమయంలో కూడా రోడ్ షో నిర్వహిస్తున్న ముదునూరి ప్రసాదరాజు, గూడూరి ఉమాబాల

మొగల్తూరు/నరసాపురం రూరల్/నరసాపురం : నరసాపురం నియోజకవర్గంలో అసెంబ్లీ అభ్యర్థి ముదునూరి ప్రసాదరాజు, ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాల గురువారం నిర్వహించిన వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచార రోడ్‌షోకు అపూర్వ ఆదరణ లభించింది. ఈ ర్యాలీ ఉదయం మొగల్తూరు మండలం పాతపాడులో ప్రారంభమైంది. తొలుత గ్రామంలోని రామాలయం, వీర్లవెంకమ్మ ఆలయాల్లో పూజలు నిర్వహించిన అభ్యర్థులు ప్రచార రథంపైకి చేరుకున్నారు. వారి వెంట రాష్ట్ర బీసీ నాయకుడు వేండ్ర వెంకటస్వామి, రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ తిరుమాని నాగరాజు, జెడ్పీటీసీ సభ్యుడు తిరుమాని బాపూజీ, నాయకులు మోటుపల్లి రాంభాస్కరరావు, ముదునూరి ప్రసాదరాజు కుమారుడు శ్రీ కృష్ణంరాజులతో పాటు భారీ మోటార్ సైకిళ్లపై యువకులు వెంటరాగా పాతపాడు, కాళీపట్నం పడమర, తూర్పు, కొత్తోటల మీదుగా ముత్యాలపల్లిలోని బండి ముత్యాలమ్మ ఆలయానికి చేరుకున్నారు. అమ్మవారికి పూజలు చేసిన అనంతరం ఆలయ పండితులు వేద ఆశ్వీరచనం అందించారు. కాళీపట్నం, కొత్తాట, ముత్యాలపల్లి గ్రామాల మీదుగా మొగల్తూరు గాంధీబొమ్మ సెంటర్‌కు చేరుకుంది. అక్కడి నుంచి పులపర్తివారి తోట, రామన్నపాలెం, పసలదీవి, గుబ్బలవారిపాలెం గ్రామాల మీదుగా నరసాపురం మండలంలోని తూర్పుతాళ్లు గ్రామానికి చేరుకుంది. అక్కడి నుంచి తీరప్రాంత గ్రామాలను కలుపుతూ సాయంత్రానికి లక్ష్మణేశ్వరం గుండా పట్టణంలోకి చేరుకుంది. ఈ ప్రచారానికి ఊరూరా విశేష స్పందన లభించింది. ఉదయం ర్యాలీ ప్రారంభమైనప్పటి నుంచి అడుగడుగునా పార్టీ అభ్యర్థులకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. పూలు జల్లుతూ భారీ పూలమాలలు వేస్తూ ఘన స్వాగతం పలుకుతూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. పలు గ్రామాల్లో మహిళలు హారతులు ఇచ్చి ఆశీర్వదించారు. మంచి చేసిన ప్రభుత్వాన్ని మళ్లీ ఎన్నుకోవాలని కోరుతూ ఓటర్లను అభ్యర్థిస్తూ ర్యాలీ ముందుకు సాగింది.

సంక్షేమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలి

నియోజకవర్గంలోని మొగల్తూరు, నరసాపురం మండలాలతోపాటు నరసాపురం పట్టణంలోనూ నిర్వహించిన రోడ్‌షోకు విశేష ఆదరణ లభించింది. ముఖ్యంగా పట్టణంలో ప్రజలంతా స్వచ్ఛందంగా రోడ్లపైకి వచ్చి మద్దతు తెలిపారు. వైఎస్సార్‌సీపీ జెండాలతో ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని, సీఎం జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించాలని కోరుతూ కార్లు, బైక్‌లపై కార్యకర్తలు, నాయకులు ఫ్లకార్డులను ప్రదర్శిస్తూ పెద్ద ఎత్తున కార్యకర్తలు రోడ్‌షోలో పాల్గొన్నారు. ర్యాలీలో యువకులు పార్టీ జెండాలు పట్టుకుని జై జగన్, జైజై జగన్, జై ముదునూరి, జై ఉమాబాల అంటూ నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా పలు చోట్ల ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు, ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాల మాట్లాడుతూ అభివృద్ధికి కేరాఫ్‌గా నిలిచిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎం చేసుకుందామమన్నారు. ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి తమను గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నరసాపురం మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యుడు బొక్కా రాధాకృష్ణ, ఎంపీపీ మైలాబత్తుల సోని, ఏఎంసీ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, నాయకులు అందే భుజంగరావు, కర్రి ఏసుబాబు, ఓసూరి విజ్జిబాబు, గుబ్బల నారాయణమూర్తి, బర్రి జయరాజు, కటికల సూర్యారావు, కొప్పాడ గున్నయ్య, రామాని మహేష్, పాలా రాంబాబు, ఆలయ కమిటీ చైర్మన్ కడలి మాణిక్యాలరావు, గురుజు చిన్న, తన్నీడి గిరి, కనుమూరి ఆంజనేయరాజు, లింగం ఏసుబాబు, రేవు నారాయణమూర్తి, అల్లూరి రంగరాజు, రేవు రాంబాబు, కుక్కల కృష్ణమోహన్, వైస్ ఎంపీపీలు కైలా సుబ్బారావు, కవురు సీతామహలక్ష్మి, అయితం యుగందర్, కవురు సుబ్రమణ్యం, దొంగ మురళీకృష్ణ, కడలి రాంబాబు, అండ్రాజు చల్లారావు, చినమిల్లి చందు, ముదునూరి మాన్రాజు, వేగేశ్న సీతారామరాజు, ఉంగరాల రమేష్‌నాయుడు, దొంగ మోహనరావు, చాగంటి సత్యనారాయణ, షేక్ బులి మస్తాన్, వైకెఎస్, కామన బుజ్జి, బర్రి శంకర్, కడలి పెద్దిరాజు, వంగలపూడి జక్కరయ్య, అడిదెల శరత్ తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలో రోడ్లకు పట్టం

- 14వ ఆర్థిక సంఘం నిధులతో అభివృద్ధి పరుగులు
- రూ.3.37 కోట్ల నిధులతో రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణం



స్టేషన్‌పేట వద్ద రైల్వేస్టేషన్ సమీపంలో రూ 1.05 కోట్లుతో పూర్తయిన సీసీరోడ్డు, కెనాల్ సపోర్టింగ్‌వాల్ పనులు

నరసాపురం: నరసాపురం మున్సిపాలిటీలో పలు వార్డుల్లో ఈ ఐదేళ్లలో రోడ్లు, డ్రెయినేజీలు, కల్వర్టుల నిర్మాణాలు పెద్ద ఎత్తున నిర్మించారు. 14వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టిన రోడ్ల నిర్మాణాలు వేగంగా పూర్తి చేశారు. స్వల్పంగా మిగిలిన పెండింగ్ పనులు కూడా పూర్తి చేయాలని అధికారులు దృష్టి పెట్టారు. పెండింగ్ పనులు ఎన్నికల అయిన వెంటనే పూర్తి చేయాలని నిర్ణయించారు. దీంతో కీలకమైన ప్రాంతాల్లో, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న రోడ్లు, డ్రెయిన్స్‌కు కొత్తరూపు వచ్చినట్టయ్యింది.. ముఖ్యంగా మున్సిపాలిటీలో గత రెండేళ్ల కాలంలో జనరల్‌ఫండ్స్‌ను పెద్ద ఎత్తున ఖర్చుచేస్తూ అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నారు. ఇక 14వ ఆర్థిక సంఘం నిధులతో పూర్తిగా రోడ్లు, డ్రెయిన్స్ నిర్మించాలని నిర్ణయించి టెండర్ల ప్రక్రియ పూర్తి చేశారు. స్టేషన్‌పేట, గ్రేస్‌నగర్, ఎన్టీఆర్‌కాలనీ, నందమూరి కాలనీ, వైఎస్సార్‌నగర్ ప్రాంతాల్లో రోడ్లు శిథిలం కావడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఈ ప్రాంతాల్లో కొన్ని చోట్ల డ్రెయిన్స్ కూడా శిథిలమయ్యాయి. దీంతో 14వ ఆర్థికసంఘం నిధులను ఈ ప్రాంతాల్లో వెచ్చించి పనులు చేపట్టారు. .

రూ.3.37 కోట్లతో..

మున్సిపాలిటీలో మొత్తం రూ.3.37 కోట్లు 14వ ఆర్థిక సంఘం నిధులతో గత ఏడాది మార్చి నెలలో అభివృద్ధి పనులను ప్రారంభించారు. రెండేళ్ల క్రితం స్టేషన్‌పేట ప్రాంతం నుంచి రైల్వేస్టేషన్ వెనుక చినమామిడిపల్లి మీదుగా రైల్వేగేట్ సమస్యకు పరిష్కారంగా బైపాస్ రోడ్డు నిర్మించారు. అయితే ఇప్పుడు ఈ బైపాస్ రోడ్డుకు అనుసంధానంగా స్టేషన్‌పేటలో ఉన్న రోడ్డును 14వ ఆర్థిక సంఘం నిధులతో పెరిగిన ట్రాఫిక్‌కు అనుగుణంగా అభివృద్ధి చేశారు. రూ 1.05 కోట్లతో సీసీరోడ్డు, కెనాల్‌పక్కన సపోర్టింగ్‌వాల్ నిర్మించారు. ఇది కీలకమైన ప్రాధాన్యమైన అంశం. సుమారు 30 గ్రామాల వారు ఇటుగా ప్రయాణిస్తారు. వీరందరికీ ఈ రోడ్డు ఎంతో ఉపయోగంగా మారింది. అలాగే స్టేషన్‌పేట నుంచి గ్రేస్ నగర్ వరకూ రూ.30 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణం పూర్తి చేశారు. 22వ వార్డులో రూ.42 లక్షలతో సీసీరోడ్డు, ఎన్టీఆర్ కాలనీలో రూ.36 లక్షలతో సీసీరోడ్డు, వైఎస్సార్ నగర్‌లో రూ.48 లక్షలతో సీసీ రోడ్డు, 2వ వార్డులో రూ.28లక్షలతో సీసీ రోడ్డు, డ్రెయిన్, 10వ వార్డులో రూ.12 లక్షలతో డ్రెయిన్, 1వ వార్డు శ్రీహరిపేటలో రూ.30 లక్షలతో సీసీ రోడ్డు, కల్వర్టు పనులు వివిధ దశల్లో ఉన్నాయి.

క్లుప్తంగా

తాగునీరు, విద్యుత్ దీపాలు ఇవ్వలేకపోయారు



పెనుగొండ కోడి పందేల దిబ్బ కాలనీలో మాట్లాడుతున్న శ్రీరంగనాథరాజు

పెనుగొండ: ఏనాడో ఏర్పడిన పెనుగొండలోని కోడి పందేల దిబ్బ కాలనీ వాసులకు తాగునీటిని, విద్యుత్ దీపాలను సైతం మాజీ మంత్రి పితాని, వారి సర్పంచ్ ఇవ్వలేకపోయారని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి చెరుకువాడ శ్రీరంగనాథరాజు విమర్శించారు. గురువారం రాత్రి పెనుగొండలోని కోడి పందేల దిబ్బ, నగరేశ్వర స్వామి కాలనీల్లో ప్రచారం నిర్వహించారు. కోడి పందేల దిబ్బలో తాగునీటి ఇక్కట్లు ఉంటే ట్యాంకర్‌తో నీరు పంపమని వారి సర్పంచ్‌కు చెప్పలేని స్థితిలో పితాని ఉన్నారన్నారు. కాలనీ ఏర్పడి ఏళ్లు దాటుతున్నా విద్యుత్ దీపాలు వేయకుండా అంధకారంలో ఉంచేశారని మండిపడ్డారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తరువాతనే కాలనీలో రూ.1.25కోట్లుతో రహదారులు వేశామన్నారు. అలాగే కాలనీలో విద్యుత్ లైన్లు ఏర్పాటు చేశామన్నారు. తాగునీటి సమస్యకు పరిష్కారానికి సంవత్సరానికి కి పైగా సొంత ఖర్చులతో ట్యాంకర్‌ను పంపుతున్నామన్నారు. సంక్షేమాభివృద్ధికి వైఎస్సార్ సీపీకే పట్టం కట్టాలని కోరారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ కూనపరెడ్డి లక్ష్మయ్యనాయుడు(నానాజీ), ఎంపీపీ పూతినీడి వెంకటేశ్వరరావు(పెద్ద), జడ్పీటీసీ పోడూరి గోవర్ధన రామయ్య, పరిశీలకుడు దిరిశాల కృష్ణశ్రీనివాస్, పార్టీ నాయకులు బాలం సత్తిరాజు, ఆకిశెట్టి చంటి, కోళ్ల అప్పారావు, గుడాల ఏసు, గుడాల దుర్గారావు, పలివెల శ్రీను, సుంకర నాగబాబు,చరణ్ రెడ్డి, మేడపాటి వీర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నాయకుల కవ్వింపు చర్యలు

పాలకొల్లు సెంట్రల్: పట్టణంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కవ్వింపు చర్యలకు దిగుతున్నారు. స్థానిక 17వ వార్డులో ప్రచారంలో భాగంగా వైఎస్సార్ సీపీ, టీడీపీ నాయకులు తమ పార్టీ నాయకులు, పార్టీ సింబల్స్, పోలింగ్ నెంబర్ కరపత్రాలు గత వారం రోజులు నుంచి ఇంటింటికి స్టిక్కర్లు అంటించుకుంటూ వెళుతున్నారు. గురువారం ఉదయం వార్డులో కొన్ని చోట్ల వైఎస్సార్ సీపీ స్టిక్కర్లపై టీడీపీ స్టిక్కర్లు అంటించి కవ్వింపు చర్యలకు పాల్పడ్డారు. స్థానిక వైఎస్సార్ సీపీ నాయకుడు రేలంగి నరసింహరావు ఇది పద్ధతి కాదని ఓ టీడీపీ నాయకుడిని ప్రశ్నించారు. నీ సంగతి చూస్తాను వీధిలో ఎలా తిరుగుతావో? చూస్తానంటూ టీడీపీ నాయకుడు హెచ్చరించడంతో వివాదం రాజుకుంది. ఇంతలో వార్డులో కొందరు జోక్యం చేసుకుని టీడీపీ పెద్దలతో మాట్లాడతామని సర్దిచెప్పారు.

కూటమి ఓటమి ఖాయం

మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు



మునమర్రులో డీసీసీబీ డైరెక్టర్ నానాజీతో కలిసి ప్రచారం నిర్వహిస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

పెనుగొండ: రాష్ట్రంలో కూటమి ఓటమి ఖాయమని కూటమి నాయకులకే అర్థమైందని, భారీ మెజార్టీ స్థానాలతో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఏర్పడబోతుందని మాజీమంత్రి, వైఎస్సార్ సీపీ ఆచంట అసెంబ్లీ అభ్యర్థి చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. గురువారం ఆచంట మండలం వెన్నవు వారి పాలెంలోనూ, పెనుగొండ మండలం మునమర్రులోనూ విస్తృత ప్రచారం నిర్వహించారు. కుల, మత, ప్రాంతాలకు అతీతంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలను అందించారన్నారు. సంక్షేమ పథకాలపై విమర్శలు చేసిన చంద్రబాబు, వారి మిత్రులు అవే పథకాలను తిరిగి అమలు చేస్తామని ప్రకటించడంతో చంద్రబాబు దుష్ప్రచారం ప్రజలకు అర్థమైందన్నారు. దీంతో సీఎం జగన్, వైఎస్సార్ సీపీ అభ్యర్థులు ఎక్కడకు వెళ్లినా అపూర్వ ఆదరణ వస్తుందన్నారు. దీంతో ఓర్వలేక కూటమి నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. ఎన్ని కుట్రలు, కుయుక్తులు పన్నినా వైఎస్సార్ సీపీ ప్రభంజనాన్ని ఆపలేరన్నారు. ఆయా ప్రాంతాల్లో జరిగిన కార్యక్రమంలో ఎన్నికల పరిశీలకుడు దిరిశాల కృష్ణ శ్రీనివాస్, జెడ్పీటీసీ సభ్యురాలు పోడూరి గోవర్ధన రామయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి దంపనబోయిన బాబూరావు, కో ఆప్షన్ సభ్యురాలు షేక్ రిజ్వానా, అడ్డగర్ల దాసు, మాజీ ఎంపీపీ మట్టా ఆనందకుమార్, బొక్కా దాసు,ఠాగూర్, అరుణ, సందీప్, రామకృష్ణ, చింతపల్లి గురుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం

ప్రచార పర్వం

గెలుపే ధ్యేయంగా వైఎస్సార్ సీపీ శ్రేణులు గురువారం విస్తృత ప్రచారం నిర్వహించారు. బ్యాలెట్‌పై అవగాహన కల్పిస్తున్నారు. ముఖ్యంగా ఐదేళ్లల్లో చేపట్టిన అభివృద్ధి వివరిస్తూ, కరోనా కాలంలో అండగా నిలిచిన నాయకులను మరోసారి గెలిపించాలని కోరారు. అసెంబ్లీకి, పార్లమెంట్‌కు రెండు ఓట్లూ ఫ్యాన్ గుర్తుపై వేసి గెలించాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు.

పెనుగొండ/పాలకొల్లు అర్బన్/ పెనుమంట్ర/యలమంచిలి



పెనుగొండ 11 వార్డులో ఈవీఎం బ్యాలెట్‌పై ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు



పెనుగొండ 12వ వార్డులో నమూనా ఈవీఎంతో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



ఎస్.ఇల్లిందలపర్రులో ప్రత్యేక టీ షర్టులతో వైఎస్సార్ సీపీ శ్రేణులు



పందిగుంటలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



మేడపాడులో ఎన్నికల ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

సంక్షేమ పాలన కోసం జగనన్నను ఆశీర్వదించాలి

వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల గోపి



పాలకొల్లు మండలం లంకలకోడేరులో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) సత్కరిస్తున్న స్థానిక నాయకులు

పాలకొల్లు అర్బన్: సమాజంలోని అన్ని వర్గాల ప్రయోజనం కోసం పనిచేస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలంతా ఆశీర్వదించాలని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) కోరారు. పాలకొల్లు మండలం లంకలకోడేరు, భగ్గేశ్వరం, చందపర్రు, ఆగర్రు, మైజారుగుంట, సగంచెరువు, పెంకుళ్లపాడు, పెదగరువు తదితర ప్రాంతాల్లో గురువారం ప్రచారం రథంపై నుంచి గుడాల గోపి ప్రజలను ఓట్లు అభ్యర్థించారు. ప్రచారంలో మహిళలు గుడాల గోపికి హారతులు పట్టారు. ఆయా గ్రామాలకు చెందిన పార్టీ నాయకులు గోపికి మద్దతుగా ఎన్నికల ప్రచారంలో పాల్గొని సీఎం జగన్ జిందాబాద్, గోపి నాయకత్వం వర్ధిల్లాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా గుడాల గోపి మాట్లాడుతూ మండుటెండలను సైతం లెక్కచేయకుండా పార్టీలోని ముఖ్య శ్రేణులు, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు తన విజయం కోసం అహర్నిశలు శ్రమిస్తున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సీఎం జగన్ నవరత్నాల పథకాలను అమలు చేసి అన్ని వర్గాలకు మేలు చేయడంతో ప్రజలంతా పూర్తి విశ్వాసంతో ఉన్నారన్నారు. కార్యక్రమంలో టీటీడీ పాలక మండలి సభ్యుడు మేకా శేషుబాబు, జెడ్పీటీసీ సభ్యుడు నడపన గోవిందరాజుల నాయుడు, ఏఎంసీ మాజీ చైర్మన్ చెరుకూరి సత్యవర్మ (పండురాజు), మండల పరిషత్ మాజీ ప్రతిపక్షనేత చిట్టూరి ఏడుకొండలు, పార్టీ మండల కన్వీనర్ విప్పర్తి ప్రభాకరరావు, గౌరవాధ్యక్షుడు ఎం మైఖేల్‌రాజు, సర్పంచ్‌లు కొయ్యే అచ్చియ్య, సాకా గంగారత్నం, వైస్ ఎంపీపీలు యన్నాబత్తుల నాగేశ్వరరావు, పడవల సునీల్‌బాబు, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ తండా ఇస్సాక్‌రాజు, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు కుంచిలపల్లి వినిస్‌బాబు, జేసీఎస్ కన్వీనర్ రెడ్డిమాసు నాగేంద్ర, మండల సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడు గుమ్మాపు పెద్దిరాజు, ఎంపీటీసీ సభ్యుడు చింతపల్లి సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

టీడీపీని చిత్తుగా ఓడించాలి



ములపర్రులో నరేష్‌రాజును సత్కరిస్తున్న ఎస్ఎస్ బాజీ

పెనుగొండ: రాష్ట్రంలో ముస్లింలు తెలుగు దేశం పార్టీని చిత్తుగా ఓడించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలవాలని రాష్ట్ర నూర్ భాషా ముస్లిం మైనార్టీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి (మైనార్టీ విభాగం) ఎస్ఎస్ బాజీ పిలుపునిచ్చారు. గురువారం ఆచంట నియోజకవర్గం ములపర్రులో మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు తనయుడు నరేష్ రాజుతో కలసి ముఖ్య నాయకులతో సమావేశంలో పాల్గొని, అనంతరం విస్తృత ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా బాజీ మాట్లాడుతూ రాష్ట్రంలో ముస్లింలు మనోభావాలను టీడీపీ గుర్తించలేదని మండిపడ్డారు. కార్యక్రమంలో ఉమర్ షరీఫ్, నసీరుద్దీన్, షేక్ మొహమ్మద్ హుస్సేన్, పటాన్ పండు, షేక్ మక్బూల్, షేక్ అబ్దుల్ ఖాలీద్, షేక్ దర్గా సాహెబ్, షేక్ సిలార్ సాహెబ్ షేక్ కాలేశా, షేక్ ఆరిఫా, షేక్ సంధాని, ఎండి కరీం, షేక్ సుదీనా, షేక్ మహబూబ్ సుభానీ, వైఎస్సార్ సీపీ నాయకులు కడలి భాస్కర్, దామోదర్ పాల్గొన్నారు.

మార్టేరులో..

పెనుమంట్ర: 40 ఏళ్లుగా ఎటువంటి అభివృద్దికి నోచుకోని మార్టేరు జగనన్న పాలనలో గణనీయమైన అభివృద్ధికి నోచుకొందని ఆచంట నియోజకవర్గం అసెంబ్లీ అభ్యర్థి శ్రీ రంగనాథరాజు తనయుడు నరేష్ రాజు అన్నారు, గురువారం గ్రామ అధ్యక్షుడు సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఆయన ఇంటింటికి పాదయాత్రగా వెళ్లి రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకే వేయాలని కోరారు. ఎంపీటీసీ సభ్యుడు కర్రి అనురాధ జోగిరెడ్డి, గుడిమెట్ల లక్ష్మారెడ్డి, సొసైటీ మాజీ అధ్యక్షులు వెలగల నారాయణరెడ్డి పాల్గొన్నారు.

పాలకొల్లులో మాదిగల ఆత్మీయ సమావేశం



మాదిగల ఆత్మీయ సమావేశంలో నాయకులను సత్కరిస్తున్న మాదిగ సంఘాల నాయకులు

పాలకొల్లు అర్బన్: పట్టణంలో బాబూ జగ్జీవన్‌రామ్ పేరిట కమ్యూనిటీ హాలు నిర్మాణానికి స్థలం కేటాయించడంతో పాటు ఎంపీ నిధులతో కమ్యూనిటీ హాలు నిర్మించి మాదిగల చిరకాల కోరిక తీర్చడానికి తన వంతు కృషి చేస్తానని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) హామీ ఇచ్చారు. పాలకొల్లు పట్టణం గామాస్ కల్యాణ మండపంలో గురువారం నిర్వహించిన మాదిగల ఆత్మీయ సమావేశంలో గోపి పాల్గొని మాట్లాడారు. అలాగే వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఏర్పాడిన తరువాత నియోజకవర్గ స్థాయిలో మాదిగలను ప్రత్యేక గుర్తింపు లభిస్తుందన్నారు. నామినేటెడ్ పార్టీ పదవుల్లో వారికి ప్రత్యేకంగా కేటాయిస్తానన్నారు. ముఖ్యంగా గ్రామాల్లోనూ, అలాగే పట్టణంలోనూ శ్మశాన వాటికలను అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్సీ బొమ్మి ఇశ్రాయేలు మాట్లాడుతూ వర్గీకరణ పేరుతో చంద్రబాబు మాదిగలను మోసం చేశారన్నారు. గత 30 ఏళ్లుగా కృష్ణ మాదిగ నాయకత్వంలో పనిచేశామని, అయితే మాదిగలకు ఏ విధమైన ప్రయోజనం కలగలేదన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మాదిగలను గుర్తించి అత్యున్నత పదవులు కేటాయించారని గుర్తు చేశారు. ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్ మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక గుర్తింపు ఇచ్చి అత్యున్నత పదువులు కేటాయించారని గుర్తు చేశారు. రాష్ట్ర క్రిష్టియన్ మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ మేడిది జాన్సన్ మాట్లాడుతూ పట్టణంలో క్రిష్టియన్ శ్మశానం అభివృద్ధి చేయడానికి, అలాగే గ్రామాల్లో క్రిష్టియన్‌లకు శ్మశానాలు కేటాయించడానికి ప్రత్యేక కృషి చేస్తున్నామన్నారు. గూడూరి జగదీష్, ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ పెండ్ర వీరన్న, వైఎస్సార్ సీపీ చింతలపూడి పరిశీలకులు గుణ్ణం నాగబాబు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, జిల్లా జేసీఎస్ కన్వీనర్ ఖండవల్లి వాసు, వార్డు ఇన్‌చార్జ్ రామాంజుల పెదమధు, ముమ్మిడివరపు ఆంజనేయులు, మడికి విక్రమ్, లంక చిరంజీవి, దిగమర్తి నాగరాజు, తెన్నేటి శ్రీను, కారుమంచి కిరణ్, కొండేటి వరదరాజులు, పసుపులేటి రమేష్, రామాంజుల చినమధు, మాముదూరి నాగమణి, రొక్కాల మేరీ, దిద్దే చిట్టిబాబు, చదలవాడ సాల్మన్, ఆకుమర్తి సుగుణరావు, సనమండ నవీన్, సనమండ సురేష్, దిగమర్తి చిన్న తదితరులు పాల్గొన్నారు.

జగనన్న గెలుపు కోసం కృషి చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ పెండ్ర వీరన్న

పాలకొల్లు అర్బన్: మందుల కులస్తుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ అధికారంలోకి రావడానికి రాష్ట్రంలోని మందుల కులస్తులంతా కీలకంగా పనిచేయాలని రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ పెండ్ర వీరన్న పిలుపు నిచ్చారు. పాలకొల్లు మండలం యాళ్లవానిగరువు కొబ్బరితోటలో గురువారం నిర్వహించిన మండల మందుల కులస్తుల సమావేశంలో వీరన్న పాల్గొని మాట్లాడారు. నరసాపురం ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాల, ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల గోపిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వాడపల్లి నరసన్న, వాడపల్లి పెద్దిరాజు, వాడపల్లి వీరబాబు, వాడపల్లి అప్పన్న, పండు తదితరులు పాల్గొన్నారు.

తిల్లపూడిలో మహిళల నీరాజనం

పాలకొల్లు అర్బన్: మండలంలోని తిల్లపూడిలో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల గోపి భార్య మంగతాయారు గురువారం ప్రచారం నిర్వహించారు. మహిళలు, యువజనులు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని మంగతాయారుకి బ్రహ్మరథం పట్టారు. మంగతాయారు ఇంటింటికి తిరిగి మహిళలకు బొట్టు పెట్టి తన భర్త గోపిని గెలిపించాలని కోరారు. తిల్లపూడి, తిల్లపూడిపాలెం, శెట్టిబలిజపాలెం, సానివాడ, పాటిగరువు ప్రాంతాల్లో మంగతాయారు ప్రచారం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ నడపన శ్రీనివాసరావు, వైసీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు నడపన కృష్ణమూర్తి (సీఎం), కామిశెట్టి ఎర్రియ్యనాయుడు, నడపన వెంకట సుబ్బారావు, నడపన తాతాజీ, కూనపరెడ్డి నాగేశ్వరరావు, చేగొండి శ్రీమన్నారాయణ, గురుజు సూర్యనారాయణ, నడపన వెంకటేశ్వరరావు, గురుజు చినరాజయ్య, తదితరులు పాల్గొన్నారు.